క్లుప్తంగా

వైభవంగా ఆంజనేయుడి ఆలయ వార్షికోత్సవం



ఫిరంగిపురం: వేమవరం అడ్డరోడ్డు సమీపంలోని శ్రీఅభయాంజనేయస్వామి ఏడో వార్షికోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఉదయాన్నే స్వామికి అర్చకులు పంచామృతాలతో అభిషేకాలు చేశారు. నాగవల్లీ దళాలతో అష్టోత్తర, సహస్ర నామ పూజలు జరిగాయి. వేమవరం గ్రామానికి చెందిన సీతారామ భక్తబృందం ఆధ్వర్యంలో హనుమాన్‌చాలీసా పారాయణం చేశారు. మధ్యాహ్నం మూడు వేల మందికి అన్నదానం జరిగింది.

ముత్యాలరావుకు నివాళి



తాడేపల్లి రూరల్: ప్రజా సంఘాల్లో రాణించిన వ్యక్తి ముత్యాలరావు అని సీపీఎం సీనియర్ నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం తాడపల్లి పట్టణ పరిధిలోని మేకా అమారెడ్డి భవన్‌లో భారత ప్రజాతంత్ర యువజన సంఘం (డీవైఎఫ్‌ఐ) నాయకుడు సోలా ముత్యాలరావు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గాదె సుబ్బారెడ్డి, విజయబాబు, బాబూరావు, దశరధరామిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే వైఎస్సార్ సీపీ లక్ష్యం

వైఎస్సార్ సీపీ నేతలు

తాడికొండ: మెడికల్ కాలేజీల విషయంలో కూటమి కుట్ర చేస్తోందని తాడికొండ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి వనమా బాల వజ్రబాబు అన్నారు. తాడికొండ మండలం లాలో ఆదివారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల పార్టీ అధ్యక్షుడు వంగా పోలారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి ముప్పాళ్ళ మనోహర్, బాకి వెంకటస్వామి, పంచాయతీ రాజ్ జిల్లా అధ్యక్షుడు దాసరి రాజు, పఠాన్ ఫిరోజ్ ఖాన్, రాయపూడి సాగర్ బాబు, అనుబంధ విభాగాల మండల అధ్యక్షులు గుంటి రఘువరన్, బొంతా శ్రీకాంత్, దమ్మాటి మోహన్ రావు, షేక్ అజీస్, షేక్ బాబావలి, గ్రామపార్టీ అధ్యక్షుడు షేక్ సలీమ్, సాంబిరెడ్డి, నూర్జహాన్, మీర్జావలి, షేక్ ఆదిల్, సాదిక్, గోల్డ్ బాబు, రాయపూడి ఇమ్మాన్యుయేల్, రావూరి నరేష్, వై నాగార్జునరెడ్డి, కొండా కిషోర్ రెడ్డి, షేక్ అయూబ్, కుక్కమళ్ళ పవన్ కుమార్ పాల్గొన్నారు.

తుళ్ళూరు మండలం దొండపాడు గ్రామంలో దొండపాడులో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వజ్రబాబు ప్రారంభించారు. తుళ్ళూరు మండల అధ్యక్షులు మైనేని నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కొప్పుల శేషగిరిరావు, చుండు వెంకటరెడ్డి, తుమ్మూరు వరప్రసాద్ రెడ్డి, ఆరేపల్లి జోజి, బెజ్జం రాంబాబు, డీజీ శ్రీనివాసరావు, కొప్పుల ఆంధ్రీయప్ప, షేక్ జానీ, బాషా, పుట్టా నాగరాజు, ఆలూరి పెద్ద శ్రీనివాసరావు, కాకుమాను బ్రహ్మయ్య, ఐనవోలు సుధీర్, గద్దర్ చెన్నకేశవ మాతంగి, తోకల రాఘవ, నేలపాటి వినోద్, నేలపాటి నాగేంద్ర, సుంకర శ్రీనివాసరావు, నాయుడు నాగేశ్వరరావు పలు విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాడేపల్లి రూరల్: ప్రజారోగ్యమే వైఎస్సార్ సీపీ లక్ష్యమని పొన్నూరు నియోజకవర్గ పరిశీలకుడు, వైఎస్సార్ సీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షుడు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి అన్నారు. ఆదివారం తాడేపల్లి పట్టణ పరిధిలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణపై అవగాహన కార్యక్రమాన్ని తాడేపల్లి నాల్గవ వార్డు అధ్యక్షురాలు మేకా పావని, 14వ వార్డు అధ్యక్షులు బూదాల రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. నాలుగో వార్డులో సోషల్ మీడియా ఉపాధ్యక్షులు రుక్మాంగరెడ్డి, భీమిరెడ్డి శరణ్‌కుమార్ రెడ్డి, ఇన్‌చార్జి మేకా అంజిరెడ్డి, 14వ వార్డులో రొడ్డా ఎలీషా పాల్గొన్నారు.



లాం గ్రామంలో కోటి సంతకాల కార్యక్రమాన్ని మహిళకు వివరిస్తున్న బాలవజ్రబాబు

ఫిరంగిపురం: కోటి సంతకాల కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి అన్నారు. అల్లంవారిపాలెంలో కోటి సంతకాల నిర్వహణపై ఆదివారం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ, కె.చిన్నప్పరెడ్డి, వై.హేమలతారెడ్డి, చేవూరి రామమోహన్ రెడ్డి, షేక్ మస్తాన్‌వలి, కె.ప్రవీణ్‌రెడ్డి, మోరంరెడ్డి, డి.నరేంద్రకుమార్, పెరికల చిన్నా, కరీముల్లా, సాల్మన్, ఎస్ సైదులు, గాంధీబుడే, రాయప్ప, గోపి, గేరా, కోటేశ్వరరావు, కె.ప్రతాప్‌దేవ్, డి.శ్రీనివాస్, రవి, సతీష్, ఇస్మాయిల్, వెంకట్, జిలానీ, ఎస్.నిర్మల, వేళంగిణి మరియకుమారి, టి.జ్యోతి, సాంబశివరావు, బాలిరెడ్డి, బి.ఫ్రాన్సిస్, జె.ఆనంద్, రత్నబాబు, వెంకటేశ్వర్లు, వేణు, తిరుపతిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఎం.శ్రీనివాసరెడ్డి, జోసఫ్, ఖాజావలి, సుభానీ, కె.మస్తాన్‌వలి పాల్గొన్నారు.

మేడికొండూరు: కూటమి ప్రభుత్వం కోట్లు దండుకునేందుకు మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తోందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తాళ్లూరు వంశీకృష్ణ అన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఆదివారం పేరేచర్ల సెంటర్లో రచ్చబండ జరిగింది. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ రబ్బాని గ్రామ పార్టీ అధ్యక్షుడు సుభాని. ముత్యాల బాలస్వామి గండికోట రసూలు కొరివి కిషోర్ రెడ్డి, చాపరాల కృష్ణమోహన్, దండ కోటి రెడ్డి, ఆవుల రమణారెడ్డి, ఉడత శ్రీనివాసరావు, నాసరవల్లి అబ్బాస్, తమనంపల్లి, శాంతయ్య లూర్దురాజు, గొంది రవి, పేరం సాయి, నరసింహారావు, షరీఫ్ విజయ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.



తాడేపల్లిలో మాట్లాడుతున్న బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి



పార్టీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి, జెడ్పీటీసీ కత్తిరేణమ్మ తదితరులు



పేరేచర్లలో కోటి సంతకాల సేకరణలో నేతలు

దీపావళి సందడి



ప్రమిదలు కొనుగోలు చేసేందుకు వచ్చిన ప్రజలు



కొనుగోలుదారులతో బాణసంచా దుకాణం వద్ద సందడి

చీకటి వెలుగుల రంగేళి... జీవితమే ఓ దీపావళి అంటూ పండుగకు మంగళగిరి నియోజకవర్గ ప్రజలు సిద్ధమయ్యారు. మంగళగిరి, తాడేపల్లి, దుగ్గిరాల మండలాల్లో సందడి నెలకొంది. కొత్త దుస్తులు, టపాకాయలు, లక్ష్మీ పూజకు సామగ్రి కొనుగోలు చేసేందుకు ప్రజలు నిమగ్నమయ్యారు. పండుగ పురస్కరించుకుని పూల ధరలకు రెక్కలొచ్చాయి. మంగళగిరి పట్టణ పరిధిలో బాణసంచా కొనుగోలుకు ఆదివారం ఉదయం నుంచే ప్రజలు తరలివచ్చారు. - మంగళగిరి టౌన్

అమెరికా వేస్తున్న సుంకాలకు వ్యతిరేకంగా నిరసన

మంగళగిరి టౌన్: భారత్‌పై అమెరికా వేస్తున్న సుంకాలకు వ్యతిరేకంగా ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం, ఏపీ కౌలురైతు సంఘం ఆధ్వర్యంలో మంగళగిరి మండల పరిధిలోని ఆత్మకూరులో శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చిత్రపటాన్ని దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అమెరికా నుంచి భారత దేశానికి పన్నులు లేకుండా డెయిరీ ఉత్పత్తులను, వ్యవసాయ ఉత్పత్తులను దిగుమతి చేసుకోవాలని ట్రంప్ భారత ప్రభుత్వంపై వత్తిడి తెస్తున్నారన్నారు. ఇది అమలు జరిగితే వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో పడుతుందని, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక అప్పుల పాలయ్యే పరిస్థితి వస్తుందన్నారు. వీసాల పునరుద్ధరణకు అనుమతి వస్తుందో రాదో అన్న భయంతో ఇండియాకు వస్తే తిరిగి వెళ్లలేమన్న నిరాశలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ట్రంప్ ఆంక్షలతో ఎప్పుడు ఉద్యోగం పోతుందో తెలియని పరిస్థితుల్లో భారతీయులు ఉన్నారని పేర్కొన్నారు. అమెరికా వేస్తున్న సుంకాలను వెంటనే ఉపసంహరించుకోవాలని, దీనిపై భారత్ ప్రయోజనాల కోసం ట్రంప్‌ను ప్రశ్నించాలన్నారు. కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, వ్యవసాయ కార్మిక సంఘం మంగళగిరి మండల అధ్యక్షులు అజయ్‌కుమార్, సీఐటీయూ మండల కార్యదర్శి దుర్గారావు, చేనేత కార్మిక సంఘం నాయకులు సీతారామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రార్థనతో విధిరాత మారుతుంది

తాడేపల్లి రూరల్: దువా(ప్రార్థన)తో విధిరాత మారుతుందని జమియత్ అహ్లె హదీస్ గుంటూరు జిల్లా అమీర్ జనాబ్ అబ్దుల్ రహమాన్ అన్నారు. తాడేపల్లి రూరల్ పరిధిలోని వడ్డేశ్వరం మస్జీద్ ఎ తౌహిద్‌లో ఆదివారం ధార్మిక సమావేశాన్ని నిర్వహించారు. అబ్దుల్ రహమాన్. అల్లాతో మానవ సంబంధం ఎలా ఉండాలో ప్రసంగించారు. సమస్త ప్రశంసలు, సకల ఆరాధనలు, సర్వజీవ పరిపోషకుడు, విశ్వవ్యవస్థ ఆధార భూతుడైన అల్లాకు మాత్రమే శోభిస్తాయన్నారు. దువా అంటే అల్లాను ప్రార్థించడం, వేడుకోవడమన్నారు. సమావేశంలో గుంటూరు జిల్లా జిమయత్ అహ్లె హదీస్ ప్రధాన కార్యదర్శి జనాబ్ అబ్దుల్ కరీం తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల భద్రతకు ప్రత్యేక చట్టం రూపొందించాలి

మంగళగిరి టౌన్: ముస్లింల భద్రతకు ప్రత్యేక అట్రాసిటీ చట్టం రూపొందించాలని ముస్లిం సమైక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సాలావుద్దీన్ డిమాండ్ చేశారు. మంగళగిరి నగర పరిధిలోని ఈద్గా ఫంక్షన్ హాల్‌లో ముస్లిం సమైక్య వేదిక రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉర్దూను రాష్ట్ర రెండవ భాషగా ప్రకటించినా అధికార వ్యవహారాల్లో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని పరిసర ప్రాంతాల్లో ఉర్దూ విశ్వవిద్యాలయాలను స్థాపించాలని తమ వేదిక డిమాండ్‌పై చర్యలు చేపడితే హర్షిస్తామన్నారు. స్థానిక ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలకు చైర్మన్, కౌన్సిలర్ పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్, ఉపాధ్యక్షులు మౌలా బేగ్ అలి, రాష్ట్ర ట్రెజరర్ అబ్దుల్ కలాం, నాయకులు నూర్జాన్, అబ్దుల్లా, నకీమా, అనీషా, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.

కల్యాణ మండపానికి వంద కుర్చీలు వితరణ

తాడేపల్లి రూరల్: ఉండవల్లిలో అమరజీవి చిట్యాల ఐలమ్మ రజక కల్యాణ మండపానికి రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి సభ్యులు 100 కుర్చీలను ఆదివారం బహూకరించారు. మండప నిర్వహణ కమిటీ కన్వీనర్ వల్లభాపురం వెంకటేశ్వరరావు, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్రరావు, రోటరీ క్లబ్ అధ్యక్షులు రామకృష్ణ, మున్నంగి వివేకానందరెడ్డి, ఏపీ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ సుబ్బారావు, కల్యాణ మండప సభ్యులు పాల్గొన్నారు.



కల్యాణ మండపానికి కుర్చీలను అందజేస్తున్న రోటరీ ప్రతినిధులు

గ్రావెల్ రోడ్డు పనులు ప్రారంభం

తాడేపల్లి రూరల్: మెల్లెంపూడి, నూతక్కి మధ్య గ్రావెల్ రోడ్ పనులకు పలువురు టీడీపీ నాయకులు ఆదివారం శంకుస్థాపన చేశారు. నాయకులు మాట్లాడుతూ మెల్లంపూడి గ్రామ జెడ్పీ రోడ్ నుండి మాతృఛాయ అనాథాశ్రమం వరకు 18 లక్షల వ్యయంతో గ్రావెల్‌రోడ్ పనులు ప్రారంభించినట్లు పేర్కొన్నారు.

పొలాల్లోకి వర్షం నీరు



తాడేపల్లి రూరల్: ఎంటీఎంసీ పరిధిలో శనివారం రాత్రి నుంచిఆదివారం తెల్లవారుజాము వరకు పడిన భారీ వర్షంతో పలు రకాల పంటపొలాల్లోకి వర్షపు నీరు వచ్చి చేరింది. ప్రస్తుతం మాగాణి, అరటి, ఇతర పంటలకు ఎటువంటి నష్టం లేకపోయినా, ఆకుకూర మడుల్లోకి భారీగా వర్షపునీరు వచ్చి చేరడంతో ఆకు కూరలు పండించే రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో కుంచనపల్లి, ప్రాతూరు, గుండిమెడ శివారు ప్రాంతాల్లో ఎక్కువ మంది రైతులు లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేస్తుంటారు. ఆకు కూరలు సాగుచేసే రైతులు ఒక్కొక్క ఎకరం రూ.లక్ష చొప్పున కౌలుకు తీసుకున్నారు. ఒక ఎకరంలో పలు రకాల ఆకు కూరల మడులు వేయడానికి దుక్కి దున్నడం, మడులు ఏర్పాటు చేయడం, కట్టలు వేయడం, విత్తనాల కొనుగోలుకు మరో రూ.50 వేలు ఖర్చు అవుతుంది.



